

# అభివృద్ధిలో జగిత్యాల ముందుంది



వాకర్స్‌తో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాకునూరి సంజయ్‌కుమార్
- ఎమ్మెల్సీ ఎల్ రమణతో కలిసి వాకర్స్‌ను కలిసి ఓటు అభ్యర్థన

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 16: రాష్ట్రంలోని కొత్త జిల్లాలన్నింటికంటే జగిత్యాల అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ఈ విషయాన్ని స్వయంగా మంత్రి కేటీఆరే ప్రకటించారని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాకునూరి సంజయ్‌కుమార్ అన్నారు. ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయం వద్ద ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ సభ్యులను డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ కలిసి పట్టణంలో చేసిన అభివృద్ధి, అందించిన కార్యక్రమాలను వాకర్స్‌కు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, పట్టణ వాసుల కోసం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని, పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. జగిత్యాల పట్టణంలో సరైన విధంగా క్రీడా ప్రాంగణాలు ఉండేవి కావని, కేవలం ఒకే ఒక్క స్టేడియం ఉండేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో పలు ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డును 993మీ మేర విస్థరించి కొత్తగా రోడ్డు వేయించామని, అదే విధంగా రూ.1.76 కోట్లతో విస్తరించిన రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సైతం నిర్మించామని, త్వరలో జగిత్యాలలోని అన్ని ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనబడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులన్నీ బాధ్యతగా చేపట్టామని పేర్కొన్నారు. జగిత్యాలను జిల్లాగ చేయడమే కాకుండా జిల్లా కేంద్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, వాకర్స్, స్థానికులు పాల్గొన్నారు.

# యువత చేరికలతో నూతనోత్సాహం



పార్టీలో చేరి రాయికల్ మహిళలు, యువకులతో ఎమ్మెల్సీ ఎల్ రమణ



సారంగాపూర్: కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సంజయ్ కుమార్

- జగిత్యాల అన్నిరంగాల్లో అభివృద్ధి
- ఎమ్మెల్సీ ఎల్ రమణ
- జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 16: యువత బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరడంతో పార్టీలో నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నదని, జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి, సంజయ్‌కుమార్‌ను రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, జగిత్యాల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ఎల్ రమణ అన్నారు. మున్సిపల్‌లోని 24వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము ఆధ్వర్యంలో వార్డుకు చెందిన వంద మంది, ఎంపీపీ సంధ్యారాణి ఆధ్వర్యంలో పలువురు మహిళలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సంజయ్‌కుమార్‌ను రెండో సారి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీశ్, కౌన్సిలర్లు రామ్మోహన్‌రావు, గుర్రం రాము, నాయకులు క్యాదాసు నాగయ్య, చందా పృథ్వీధర్, బ్రహ్మాండభేరి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపల్లి, కండ్లపల్లి నాయకులు

సారంగాపూర్, నవంబర్ 16: బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి, కండ్లపల్లి తదితర గ్రామాల్లోని యువత జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## దండారీ వేడుకల్లో పాల్గొన్న సంజయ్‌కుమార్

గిరిజనులు సంస్కృతీ, సంప్రదాయాలను కొనసాగిస్తుండడం అభినందనీయమని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బీర్‌పూర్ మండలంలోని చిత్రవేణిగూడెంలో నిర్వహిస్తున్న దండారీ వేడుకల్లో సంజయ్ కుమార్ పాల్గొని గిరిజనుల సంప్రదాయాలను తిలకించారు. ఎమ్మెల్యేకు గూడెం ఆదివాసీలు, నాయకులు డప్పుచప్పుళ్లతో సంప్రదాయ వేషధారణలతో ఘనస్వాగతం పలికారు. వేడుకల్లో జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు కొల్ముల రమణ, రైతు బంధు సమతి మండల కన్వీనర్ మేరుగు రాజేశం, స్థానిక సర్పంచు చిక్రం సుగుణ-మారుతి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందుపల్లె గోస తీర్చినం



ప్రచారంలో సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 16: గోవింద్‌పల్లెతో పాటు పట్టణంలో పలు ప్రాంత వాసులు నూతన గృహ నిర్మాణాలకు అనుమతులు లభించక పడ్డ ఇబ్బందిని జోన్ మార్పుతో తొలగించామని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 6, 7 వార్డుల్లో సంజయ్‌కుమార్ గురువారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. గోవింద్‌పల్లె చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గోవింద్‌పల్లె, బట్టివాడతోపాటు పట్టణంలో పలు ప్రాంతాలు ఇండస్ట్రీయల్ జోన్ వల్ల నూతన గృహ నిర్మాణాలకు అనుమతులు లభించేవి కావని, కానీ ప్రజల ఇబ్బందులను గమనించి గోవింద్‌పల్లెతో పాటు 120 సర్వే నంబర్లను గృహ సముదాయంలోకి మార్చి ఏండ్ల నాటి సమస్యను పరిష్కరించామన్నారు. జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరో సారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, కౌన్సిలర్లు వల్లెపు రేణుక-మొగిలి, కొలగాని ప్రేమలతసత్యం, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సీడీ ఆవిష్కరణ

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీపతి రూపొందించిన గజ్జెలో రాజన్న సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.



మాట్లాడుతున్న కలెక్టర్, ఎన్నికల అధికారి యాస్మిన్ బాషా

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యాస్మిన్ బాషా

జగిత్యాల, నవంబర్ 16: ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం సమీకృత సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల పరిశీలకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునే సమయంలో ఎపిక్ కార్డుతో పాటు 12 రకాల ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక కార్డు వెంట తీసుకొని వెళ్లాలని తెలిపారు. నేటి నుంచి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు, ఓటరు గైడ్‌లను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు హెచ్ బసవ రాజేంద్ర, కోరుట్ల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, వివిధ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 13: మండంలోని ఆయా గ్రామాల్లో గురువారం జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టేందుకు పలు సూచనలు చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర బలగాలను భారీగా మోహరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలి

### ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, నవంబర్ 16: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక అన్నారు. గురువారం హన్మాజీపేట, కన్నాపూర్ గ్రామాల్లో వారు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మద్దతుగా న్యాయవాదుల ప్రచారం

రాయికల్, నవంబర్ 16: మైతాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా జగిత్యాల న్యాయవాదులు ప్రచారం నిర్వహించారు. న్యాయవాదులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సంజయ్ కుమార్‌కు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీపాల్ రెడ్డి, రవీందర్ కుమార్, చీటి రామకృష్ణారావు, ఎర్ర నర్సయ్య, పవన్ కుమార్, సురేశ్‌కుమార్, కంది సురేశ్, శ్రీకాంత్, జీవన్, శశి వరుణ్, లక్ష్మీనారాయణ, భుజంగం, హరిదాస్, రాజేందర్, రాజేశ్, ప్రవీణ్, అమరదీప్, మహేందర్, వెంకటరమణ, శశి వరుణ్, నిఖిల్, నాయకులు రాజిరెడ్డి, శివనీతి అమరేందర్, ఎండీ షరీఫ్, శ్రీధర్, చిన్న కిష్టయ్య, నారాయణ, తిరుపతి, బాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణం, గ్రామాల్లో

రాయికల్, నవంబర్ 16: పట్టణంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు , ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కేజీబీవీ విద్యార్థి ప్రతిభ

రాయికల్, నవంబర్ 16 : రాష్ట్రస్థాయిలో ఈనెల 15న జరిగిన కళోత్సవాల పోటీల్లో ఉప్పుమడుగు కేజీబీవీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి జంగ సాహిత్య ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. రాష్ట్రస్థాయిలో స్వదేశీ బొమ్మల తయారీ విభాగంలో సాహిత్య రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.